జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

04 ఏప్రిల్ 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 124

## మేడిన్ ఇన్ తెలంగాణ...

# నాణ్యతకు నిదర్శనం

**టెక్స్‌టైల్స్ తెలంగాణ ప్రజల డీఎన్ఏలోనే ఉంది**

**2047 నాటికి దక్షిణాసియా వస్త్ర రాజధానిగా రాష్ట్రం**

**చేనేత ఆత్మ గౌరవమే మా లక్ష్యం**

**గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యులర్ హబ్స్‌తో ప్రపంచ స్థాయి ఎకో-సిస్టమ్ నిర్మాణం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 03:** తెలంగాణ రాష్ట్రం రాబోయే రోజుల్లో ప్రపంచ వస్త్ర రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది. 2047 నాటికి తెలంగాణను లి'దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్'గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన లి'ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026'లిలిలో మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు.

**వస్త్ర రంగం మన వారసత్వం**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "టెక్స్‌టైల్స్ అనేది తెలంగాణ ప్రజలకు కేవలం ఒక వృత్తి కాదు, అది వారి రక్తంలోనే (ఐచీూ) ఉంది. పోచంపల్లి ఇక్కత్, గద్వాల, నారాయణపేట అద్భుతమైన చీరలు, వరంగల్ దురీస్ ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. నాణ్యమైన వస్త్రాల తయారీలో భారత్ మరియు తెలంగాణకు గొప్ప చరిత్ర ఉంది. టెక్స్‌టైల్స్ అనేది ఒక పరిశ్రమ మాత్రమే కాదు, లక్షలాది మంది చేనేత కార్మికుల జీవనాధారం" అని కొనియాడారు.

**ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

తెలంగాణను ఆర్థికంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందన్నారు. "2047 నాటికి మన రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా ఎదిగింది. ఇప్పుడు వస్త్ర రంగంలోనూ అదే స్థాయిని అందుకుంటాం. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే పారిశ్రామిక వృద్ధిని సాధిస్తాం" అని సీఎం వివరించారు.

గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు - మంత్రి శ్రీధర్ బాబు
ఐటీ మరియు పరిశ్రమల శాఖ

మిగతా 2లో

## యుద్ధం..ఆపండి

**యుద్ధం ప్రపంచ ఆహార సంక్షోభానికి దారితీసే ప్రమాదం**

**రాయబారం ద్వారా ఉద్రిక్తతలు తగ్గించేందుకు యూఎన్ ప్రయత్నం**

**ఇరాన్ దాడులను ఏకగ్రీవంగా ఖండించిన గల్ఫ్ దేశాలు.**

2



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్త మానవీయ, ఆర్థిక వినాశనానికి దారితీస్తున్నాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. "ఇది కేవలం యుద్ధం కాదు.. ఒక మరణ మృదంగం" అని యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ అభివర్ణించారు.

## మల్టీ-కార్నర్ ఫైట్

**బీజేపీ తొలి జాబితా విడుదల**

**తమిళిసై రీ-ఎంట్రీ... అన్నామలై మిస్సింగ్**

**డీఎంకే, ఏఐఏడీఎంకే-బీజేపీ, టీవీకే మధ్య గట్టి పోటీ**

2





**మామిడి పండ్ల మాటున**

## 'కెమికల్' విషం

**నిగనిగలాడే రంగు చూసి మోసపోకండి**

**సీపీ సజ్జనార్ హెచ్చరిక**

2

వేసవి కాలం వచ్చిందంటే చాలు మార్కెట్లు మామిడి పండ్ల వాసనతో నిండిపోతాయి. అయితే, పండ్ల రాణిగా పిలుచుకునే మామిడి పండ్ల కొనుగోలులో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, కొందరు వ్యాపారులు లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## పచ్చని సంసారాల్లో సెగలు..

**బలైపోతున్న పసి ప్రాణాలు!**

**క్షణికావేశం - చిన్నారులకు శాపం**

**దంపతుల మధ్య చిచ్చుకు కారణాలేమిటి?**



**డెస్క్ ఏప్రిల్ 03:** కుటుంబం అనే కోవెలలో అనురాగం ఉండాల్సింది పోయి, అనుమానాలు, అహంకారాలు చోటు చేసుకుంటున్నాయి. చిన్న కారణాలకే కట్టుకున్న వారిపై కక్ష పెంచుకుని, అభం శుభం తెలియని పిల్లలను పొట్టనబెట్టుకుంటున్న ఘటనలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి.

**విషాద ఘటనలు: ఒక పరిశీలన**

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు తల్లిదండ్రుల మనస్తత్వంలోని మార్పులకు అద్దం పడుతున్నాయి:

వరంగల్ జిల్లా: రెండో వివాహం చేసుకున్న భర్త వేధింపులు తట్టుకోలేక ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య.

బోరబండ (హైదరాబాద్): షాపింగ్‌కు తీసుకెళ్లలేదన్న చిన్న కారణంతో మొదలైన గొడవ.. ఇద్దరు పిల్లల గొంతు నులిమి తల్లి బలవన్మరణం.

కర్నూలు: మనస్పర్థలు, అనారోగ్యం తోడై పిల్లలతో సహా చెరువులో దూకిన ఉదంతం.

రంగారెడ్డి జిల్లా: మద్యం మత్తులో భార్యాపిల్లలపైనే రోకలిబండతో దాడి చేసిన ఉన్మాదం.

అసలు ఎందుకు ఇలా జరుగుతోంది? (మానసిక నిపుణుల విశ్లేషణ) ప్రముఖ మానసిక వైద్య నిపుణులు

మిగతా 2లో




2

## ఈగల్ ఆపరేషన్

**పబ్ కల్చర్ మాటున 'డ్రగ్' గుట్టురట్టు**

**గచ్చిబౌలిలో ఈగల్ టీం మెరుపు దాడులు**

**8 మందికి పాజిటివ్!**

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ 'పంజా'

**లంచాల అడ్డాలో అక్రమాల చిట్టా రీల్**

**అధికారుల ఇళ్లలో కిలోల కొద్ది బంగారం, వెండి..**

**లక్షల్లో నగదు సీజ్.**

**ఫోన్ పే లావాదేవీలే రూ.42 లక్షలు**

**20 మంది దళారుల అరెస్ట్**

**వరంగల్, ఏప్రిల్ 03:** ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్ కార్యాలయం.. అవినీతికి నిలయంగా మారింది. వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సామాన్యులను ముప్పుతిప్పలు పెడుతూ, లంచాల కోసం వేధిస్తున్న అధికారుల ఆట కట్టించారు ఏసీబీ అధికారులు. గురువారం జరిగిన ఈ ఆకస్మిక తనిఖీల్లో కోట్లాది రూపాయల అక్రమ ఆస్తులు, నగదు బయటపడటం కలకలం రేపుతోంది.

**వసూళ్ల రాజ్యంలో ప్రైవేటు వ్యక్తుల హవా**

డబ్బులిస్తేనే దస్తావేజులు, లేదంటే తిప్పలు పెట్టడమే పనిగా పెట్టుకున్న అధికారులపై వచ్చిన ఫిర్యాదులతో ఏసీబీ రంగంలోకి దిగింది. తనిఖీల సమయంలో కార్యాలయంలో ఏకంగా 20 మంది అనధికార ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు తిష్టవేసి వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ.47,450 నగదుతో పాటు, ప్రజలకు అందజేయాల్సిన 70 కీలక దస్తావేజులను స్వాధీనం చేసుకున్నారు.

**డిజిటల్ లంచాలు: ఫోన్ పే లో రూ.42 లక్షలు!**

అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని చెప్పడానికి

మిగతా 2లో



మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
శనివారం 04-04-2026

# మేడ్ ఇన్ తెలంగాణ నాణ్యతకు నిదర్శనం

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు మరియు సర్క్యులర్ హబ్స్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. "మేము ఎంత ఉత్పత్తి చేస్తున్నామనే దానికంటే, ఎంత నాణ్యమైన వస్త్రాలను తయారు చేస్తున్నామనేదే ముఖ్యం. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనేది ఒక విశ్వసనీయతకు బ్రాండ్‌గా మారుతోంది. చేనేత ఆత్మ దెబ్బతినకుండా ఒక సమగ్రమైన ఎకో-సిస్టమ్‌ను ఇక్కడ నిర్మిస్తున్నాం" అని పేర్కొన్నారు.

**చేనేతలకు చేతినిండా పని - మంత్రి తుమ్మల**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందని, వారికి చేతినిండా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున రాయితీలు, సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

**పెట్టుబడిదారులకు ఆహ్వానం**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు మరియు అనుమతులను వేగంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. మన దేశ వనరులు, తెలంగాణ నైపుణ్యం కలిస్తే ప్రపంచ వస్త్ర రంగంలో మనం 'గేమ్ ఛేంజర్'గా మారుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "మా డీఎన్ఏలోనే టెక్స్‌టైల్స్ ఉంది" అని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ నేతన్నల నైపుణ్యానికి దక్కిన గౌరవంగా పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి.

# పచ్చని సంసారాల్లో సెగలు..

గౌతమి నాగ భైరవ గారి విశ్లేషణ ప్రకారం, ఇవి కేవలం ఆకస్మికంగా జరిగే ఘటనలు కావు. వీటి వెనుక లోతైన కారణాలు ఉన్నాయి:

పేరుకుపోయిన మానసిక ఒత్తిడి

ఇది ఒక్క రోజులో వచ్చే కోపం కాదు. చాలా కాలంగా మనసులో అణచిపెట్టుకున్న బాధ, వేదన ఒక్కసారిగా కట్టలు తెంచుకోవడం వల్ల ఇలాంటి దారుణాలు జరుగుతాయి.

ఇంపల్స్ కంట్రోల్ ప్రాబ్లమ్ (భావోద్వేగ నియంత్రణ లేకపోవడం)

కొందరిలో తమ కోపాన్ని లేదా బాధను అదుపులో ఉంచుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా అత్యంత సన్నిహితుల నుంచి ఎదురయ్యే తిరస్కరణ లేదా నమ్మకద్రోహాన్ని వారు తట్టుకోలేరు.

మొండితనం మరియు వ్యక్తిత్వ లోపాలు

తాము చెప్పిందే అవతలి వారు వినాలనే పట్టుదల, చిన్న విషయానికే ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించడం వంటివి ప్రమాదకర సంకేతాలు.

హెచ్చరిక సంకేతాలు: వీటిని గమనించండి

మీ కుటుంబ సభ్యుల్లో లేదా స్నేహితుల్లో ఈ క్రింది లక్షణాలు ఉంటే వెంటనే అప్రమత్తం కావాలి:

ఎప్పుడూ చిరాకు పడటం, చిన్న విషయానికే అతిగా స్పందించడం.

ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం.

నిరంతరం నిరాశావాదంతో మాట్లాడటం.

విపరీతమైన కోపం, వస్తువులను పగులగొట్టడం.

పరిష్కారం ఏమిటి?

"సమస్య ఏదైనా ప్రాణం తీసుకోవడం పరిష్కారం కాదు. ఆవేశం వచ్చే ఆ పది నిమిషాలు ఆత్మనిగ్రహం పాటిస్తే.. ఎన్నో ప్రాణాలు నిలబడతాయి."

కౌన్సెలింగ్: మనస్పర్థలు ఉన్నప్పుడు దంపతులు ఇగోలకు పోకుండా ప్రొఫెషనల్ కౌన్సెలర్లను సంప్రదించాలి.

మద్యపానానికి దూరం: గొడవలకు ప్రధాన కారణం మద్యం. వ్యసనాల నుంచి బయటపడటం కుటుంబానికి రక్ష.

పిల్లల కోణం: మీ గొడవలకు పిల్లలు బాధ్యులు కారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్దలు బాధ్యతగా వ్యవహరించాలి.

మనిషికి ఆయుష్షు పోసేది దేవుడైతే, ఆ పసి ప్రాణాలకు రక్షణగా నిలవాల్సింది తల్లిదండ్రులే. క్షణికావేశాన్ని జయించి, విజ్ఞతతో ఆలోచిస్తేనే రేపటి తరం సురక్షితంగా ఉంటుంది.

# మామిడి పండ్ల మాటున 'కెమికల్' విషం

**హైదరాబాద్, ఏప్రిల్ 03:** వేసవి కాలం వచ్చిందంటే చాలు మార్కెట్లు మామిడి పండ్ల వాసనతో నిండిపోతాయి. అయితే, పండ్ల రాణిగా పిలుచుకునే మామిడి పండ్ల కొనుగోలులో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, కొందరు వ్యాపారులు లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

నిగనిగలాడే పండు.. ఆరోగ్యానికి ముప్పు!

రోడ్డు పక్కన బండ్లపై గోల్డెన్ కలర్‌లో, అత్యంత ఆకర్షణీయంగా కనిపించే పండ్లు సహజమైనవి కావని సీపీ హెచ్చరించారు. "కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి వీటిని కృత్రిమంగా మగ్గిస్తున్నారు. బయటకు పసుపు రంగులో మెరిసిపోతున్నా, లోపల మాత్రం పచ్చిగా ఉండి ఇవి విషతుల్యంగా మారుతాయి" అని ఆయన వివరించారు.

కల్తీ పండ్లను గుర్తించడం ఎలా?

వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు సీపీ కొన్ని సూచనలు చేశారు:

రంగు: సహజంగా పండిన పండు అంతటా ఒకే రంగులో ఉండదు. రసాయనాలతో మగ్గించినవి యూనిఫామ్‌గా పసుపు రంగులో ఉంటాయి. కృత్రిమ పండ్ల నుంచి రసాయన వాసన రావడం లేదా వింత రుచి ఉండటం జరుగుతుంది. పండ్లపై అసాధారణమైన నల్లటి మచ్చలు ఉన్నా జాగ్రత్త పడాలి. పండ్లను బేకింగ్ సోడా నీటిలో కడిగినప్పుడు రంగు మారితే అవి హానికరమని గ్రహించాలి.

ఆరోగ్య సమస్యలు:

ఇలాంటి రసాయనయుక్త పండ్లను తినడం వల్ల గొంతు మంట, వాంతులు, విరేచనాలు వంటి తక్షణ సమస్యలతో పాటు, దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ దెబ్బతినడం, శ్వాసకోశ ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

పోలీసుల మెరుపు దాడులు - 'హెచ్-ఫాస్ట్' నిఘా

ఆహార కల్తీని అరికట్టేందుకు హైదరాబాద్ పోలీస్ విభాగం హెచ్-ఫాస్ట్ బృందాన్ని రంగంలోకి దింపింది. తాజాగా ఆసిఫ్‌నగర్‌లోని ఒక గోదాంపై జరిపిన దాడిలో సుమారు 7 టన్నుల కల్తీ మామిడి పండ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు జమీల్, ఫరీద్‌లపై కేసులు నమోదు చేసి గోదాంను సీజ్ చేశారు.

ముఖ్య గమనిక: ప్రజల బాధ్యత

కల్తీ మామిడి పండ్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ కోరారు:

డయల్: 100

హెచ్-ఫాస్ట్ నంబర్: 8712661212

"డబ్బుల కక్కుర్తి కోసం ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతాం" అని సీపీ ఇచ్చిన హెచ్చరిక పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. మీరు పండ్లను కొనేముందు ఒక్క నిమిషం ఆలోచించి, సహజత్వాన్ని గుర్తించి ఆరోగ్యంగా ఉండండి.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ 'పంజా'

అధికారుల డిజిటల్ లావాదేవీలే నిదర్శనం. డాక్యుమెంట్ రైటర్ల సెల్ ఫోన్లను పరిశీలించిన అధికారులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. కేవలం ఒకే ఏడాదిలో ఏకంగా రూ. 42 లక్షల ఫోన్ పే లావాదేవీలు జరిగినట్లు ఏసీబీ నిర్ధారించింది. అలాగే, 204 దస్తావేజులను కావాలనే డెలివరీ చేయకుండా ఎస్ఆర్ఓల వద్దే ఉంచుకున్నట్లు వెల్లడైంది.

**అధికారుల నివాసాల్లో 'కుబేర' నిధులు**

సబ్ రిజిస్ట్రార్ అధికారులు రామనర్సింహారావు, ఆనంద్‌ల మధ్య జరిగిన వాట్సాప్ చాటింగ్ ఆధారంగా వారి ఇళ్లలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలు ఇవే:

నగదు: రూ. 24.61 లక్షలు.

బంగారం: 820 గ్రాముల ఆభరణాలు.

వెండి: 2.6 కిలోల వెండి వస్తువులు.

డిపాజిట్లు: అధికారి ఆనంద్ పేరిట కపిల్ చిట్స్‌లో రూ. 30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు.

**ప్రభుత్వానికి నివేదిక** అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఈ అధికారుల పూర్తి అక్రమ ఆస్తుల చిట్టాను ఏసీబీ సిద్ధం చేసింది. ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ దాడులు కొనసాగుతున్నా, కొందరు అధికారుల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. "డబ్బుంటేనే సంతకం.. లేదంటే సాగతీత" అన్న చందంగా మారిన రిజిస్ట్రేషన్ శాఖలో ఇలాంటి ప్రక్షాళన అవసరమని బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వాట్సాప్ చాటింగ్, డిజిటల్ సాక్ష్యాలే ఇప్పుడు వారి మెడకు ఉచ్చుగా మారాయి.

# ఈగల్ ఆపరేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 03:** సిటీలో మత్తు రాకాసి కోరలు చాచుతోంది. మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా తెలంగాణ 'ఈగల్ టీం' పోలీసులు నిఘాను అత్యంత ముమ్మరం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పబ్‌లే లక్ష్యంగా శనివారం అర్ధరాత్రి జరిగిన మెరుపు దాడులు భాగ్యనగరంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

**అరెనా పబ్‌లో 'అత్యాధునిక' పరీక్షలు**

కొండాపూర్‌లోని అరెనా పబ్‌లో భారీగా డ్రగ్స్ వినియోగం జరుగుతోందన్న పక్కా సమాచారంతో ఈగల్ ఫోర్స్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, పోలీసులు వెంట తెచ్చుకున్న అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్‌ల ద్వారా అక్కడికక్కడే 64 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించారు.

**ఫలితం: 64 మందిలో 8 మంది డ్రగ్స్ సేవించినట్లు నిర్ధారణ అయ్యింది.**

మత్తు పదార్థాలు: వీరి శరీరంలో గంజాయి, బెంజోడియాజెపిన్, మెథాంఫెటమైన్ వంటి ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది.

**హైప్రొఫైల్ వ్యక్తుల ప్రమేయం?**

పట్టుబడ్డ వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళా ఐఏఎస్ అధికారిణి కుమారుడు కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై పోలీసులు లోతైన విచారణ జరుపుతున్నారు. పబ్‌కు వచ్చే ముందే డ్రగ్స్ సేవించారా? లేక పబ్‌లోనే వీటి సరఫరా జరుగుతోందా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

**పోలీసుల వార్నింగ్: "వదిలే ప్రసక్తే లేదు"**

"యువత పబ్ కల్చర్ పేరుతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. డ్రగ్స్ వినియోగిస్తే ఎంతటి వారైనా సరే ఎన్డీపీఎస్ (చీణూూ) చట్టం కింద కఠిన చర్యలు తప్పవు" అని పోలీసులు హెచ్చరించారు.

"హైదరాబాద్‌లోని ప్రతి పబ్‌పై ఈగల్ కన్ను ఉంటుంది. నిరంతరం నిఘా కొనసాగుతుంది."

--- ఈగల్ ఫోర్స్ పోలీసు ప్రకటన

డ్రగ్స్ కట్టడిలో 'ఈగల్ టీం' రంగంలోకి దిగడం వల్లే ఫలితాలు వేగంగా వస్తున్నాయి. అత్యాధునిక టెక్నాలజీని వాడుతుండటం వల్ల నేరస్థులు తప్పించుకోవడం కష్టమవుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాల్సిన సమయం ఇది.

# యుద్ధం...ఆపండి: ఐక్యరాజ్యసమితి

**న్యూయార్క్ - ఏప్రిల్ 02:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్త మానవీయ, ఆర్థిక వినాశనానికి దారితీస్తున్నాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. "ఇది కేవలం యుద్ధం కాదు.. ఒక మరణ మృదంగం" అని యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ అభివర్ణించారు.

**హర్మూజ్ జలసంధి: ప్రపంచానికి 'లైఫ్ లైన్'.. ఇప్పుడు ముప్పులో!**

ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గురించి గుటెరస్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. : ఈ సముద్ర మార్గం గనుక మూతపడితే, అంతర్జాతీయ వాణిజ్యం కుప్పకూలుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంధన ధరలు పెరిగితే ఫిలిప్పీన్స్, శ్రీలంక వంటి దేశాల్లో సామాన్యుడికి తిండి దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**యుద్ధం వర్సెస్ వివేకం: అగ్రరాజ్యాలకు అల్టిమేటం**

యుద్ధాన్ని ఆపడం ఇప్పుడు ఎంపిక కాదు, అది అనివార్యమని గుటెరస్ పేర్కొన్నారు.

ఇజ్రాయెల్, అమెరికా తక్షణమే దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఇరాన్: పొరుగు దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, క్షిపణి దాడులు ఆపాలని సూచించారు.

**రాయబారం:** శాంతి చర్చల కోసం తన ప్రత్యేక ప్రతినిధి జీన్ ఆర్నాల్ట్‌ను యుద్ధ క్షేత్రానికి పంపుతున్నట్లు వెల్లడించారు.

**గల్ఫ్ దేశాల గర్జన: 'మా భద్రతతో చెలగాటం వద్దు'**

గల్ఫ్ సహకార మండలి ఇరాన్ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. విమానాశ్రయాలు, చమురు క్షేత్రాలు, నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనే అని జీసీసీ ప్రధాన కార్యదర్శి జాసిమ్ అల్‌బుదైవీ మండిపడ్డారు. ఇరాన్ పంపిన డ్రోన్లు, మిస్సైళ్లను గల్ఫ్ దేశాల రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకున్నాయని బహ్రెయిన్ విదేశాంగ మంత్రి స్పష్టం చేశారు.

**సాంస్కృతిక విధ్వంసం.. యునెస్కో గడప తొక్కిన ఇరాన్**

మరోవైపు, యుద్ధం వల్ల తన దేశంలోని పురాతన కట్టడాలు, సాంస్కృతిక వారసత్వ ప్రాంతాలు దెబ్బతిన్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై అత్యవసర విచారణ జరపాలని యునెస్కోను కోరడం ద్వారా యుద్ధం ఏ స్థాయిలో ప్రాచీన సంపదను హరిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**గుటెరస్ 'పంచ్': విధ్వంసమా సంభాషణా?**

"యుద్ధాలు దానంతట అవే ముగియవు. నాయకులు తుపాకులను వదిలి చర్చలకు సిద్ధపడినప్పుడే శాంతి సాధ్యం" అని గుటెరస్ హితవు పలికారు. ప్రపంచం ఒక పెను ప్రమాదం అంచున నిలబడిందని, సరైన నిర్ణయం తీసుకోవడానికి ఇదే ఆఖరి అవకాశమని ఆయన హెచ్చరించారు.

# మల్టీ-కార్నర్ ఫైట్

**చెన్నై ఏప్రిల్ 02:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ తన అభ్యర్థుల తొలి జాబితాను శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. మొత్తం 27 మందితో కూడిన ఈ జాబితాలో పలువురు హేమాహేమీలకు చోటు దక్కినప్పటికీ, స్టార్ క్యాంపెయినర్, మాజీ అధ్యక్షుడు అన్నామలై పేరు లేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**బరిలో కీలక నేతలు: ఎవరెక్కడ?**

బీజేపీ విడుదల చేసిన ఈ జాబితాలో ప్రధానంగా ముగ్గురు కీలక నేతలు నిలిచారు

తమిళిసై సౌందరరాజన్: తెలంగాణ మాజీ గవర్నర్ మైలపోర్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు.

ఎల్. మురుగన్: కేంద్ర మంత్రి అవనాషి స్థానం నుంచి పోటీ చేయబోతున్నారు.

నైనార్ నాగేంద్రన్: ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సత్తూర్ నియోజకవర్గం నుంచి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ఎన్డీయే కూటమి లెక్కలు: ఎవరికి ఎన్ని సీట్లు?

తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను ఎన్డీయే కూటమి సీట్ల పంపకాలను కొలిక్కి తెచ్చింది.

ఏఐఏడిఎంకే: అతిపెద్ద భాగస్వామిగా 169 స్థానాల్లో పోటీ చేస్తోంది.

బీజేపీ: 27 స్థానాల్లో కమలం గుర్తుపై అభ్యర్థులు నిలబడుతున్నారు.

పీఎంకే (అన్బుమణి రామదాస్): 18 స్థానాలు కేటాయించారు.

ఏఎంఎంకే (టీటీవీ దినకరన్): 11 స్థానాల్లో బరిలో నిలిచారు.

తలపడనున్న మూడు ప్రధాన కూటములు

ఈ ఎన్నికల్లో ప్రధానంగా మూడు ఫోర్స్‌లు తలపడబోతున్నాయి:

ఏఐఏడీఎంకే - బీజేపీ కూటమి.

ఎస్పీఏ(సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్): అధికార డీఎంకే నేతృత్వంలోని వామపక్షాలు, ముస్లిం లీగ్ కలయిక.

టీవీకే: నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం ఈసారి ఒంటరిగా పోరాడుతూ కింగ్ మేకర్ కావాలని చూస్తోంది.

**కమల్ హాసన్ షాక్.. ఫీజు రిఫండ్!** గత ఎన్నికల్లో హడావిడి చేసిన నటుడు కమల్ హాసన్ స్థాపించిన వీచీవీ పార్టీ ఈసారి ఎన్నికల బరి నుంచి తప్పుకుంది. దీంతో పార్టీ టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వారు చెల్లించిన రూ. 50 వేల ఫీజును తిరిగి చెల్లించాలని (రీఫండ్) పార్టీ నిర్ణయించింది.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం

**(స్పెషల్ కరస్పాండెంట్) షాద్‌నగర్,ఏప్రిల్,3, మెదక్ టుడే న్యూస్:** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో భక్తి భావాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. అమ్మవారి కృప మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రిప్పిశెట్టి సుదర్శన్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, కర్నెకోట వంశానికి చెందిన భక్త బృందం సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజా గొంతుకగా.. అన్యాయాన్ని ఎదిరించే శక్తిగా కాట సునీత రాజేష్ గౌడ్.

## అమీన్‌పూర్ అభివృద్ధి ధ్యేయంగా

## మాజీ మంత్రి హరీష్ రావుతో భేటీ

**అమీన్‌పూర్ ఏప్రిల్ :03(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తే అమీన్‌పూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ప్రజా పక్షపాతి కాట సునీత రాజేష్ గౌడ్ ఈరోజు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకలగా కలిశారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పెండింగ్ సమస్యలు, అభివృద్ధి పనులపై వారు సుదీర్ఘంగా చర్చించారు.

హరీష్ రావు కీలక వ్యాఖ్యలు:

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, కాట సునీతమ్మ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం అభినందనీయమన్నారు. ఆయన మరికొన్ని కీలక పాయింట్లు ప్రస్తావించారు.

లి అమీన్‌పూర్ లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదు.”

లి ప్రజా ప్రతినిధులు ప్రజల గొంతుకగా మారినప్పుడే అన్యాయం అంతమవుతుంది. సునీతమ్మ ఆ దిశగా చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకం.”

లి “పార్టీ శ్రేణులు ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి, వారికి అండగా నిలవాలి. అమీన్‌పూర్ అభివృద్ధికి మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది.”

అభివృద్ధిపై కాట సునీత రాజేష్ గౌడ్ స్పందన:

మాజీ మంత్రితో భేటీ అనంతరం కాట సునీతమ్మ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ ప్రజల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

లి “అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు మరియు పెండింగ్ ప్రాజెక్టులను హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లాను.”

లి ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు మా నాయకుల మార్గదర్శకత్వం మాకు ఎంతో బలాన్నిస్తుంది.”

రాబోయే రోజుల్లో అమీన్‌పూర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెస్తూ నిరంతరం కృషి చేస్తాం” అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# విలీన గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి..

## నూతన డివిజన్ల ఏర్పాటు తథ్యం..

## మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..

## సుల్తాన్పూర్ లో కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం..

## వడకపల్లిలో 9.80 కోట్ల రూపాయలతో రాక్ పార్క్..

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్ ఏప్రిల్ : 03(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, సుల్తాన్పూర్, దయార, పటేల్ గూడ, ఐలాపూర్ తండా, జానకంపేట గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి లతో కలిసి విలీన గ్రామాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎనిమిది గ్రామాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడక కొనసాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వడక పల్లి గ్రామంలో గల పురాతన కోటను అభివృద్ధిపరిచేందుకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. 9 కోట్ల 80 లక్షల రూపాయలతో కోట చుట్టూ రాక్ పార్కు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి.. అతి త్వరలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.సుల్తాన్పూర్ గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, మల్లన్న దేవాలయాన్ని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో జనాభాకు అనుగుణంగా మరో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టించబోతున్నట్లు తెలిపారు. అనంతరం దయరా గ్రామంలో యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, కృష్ణ, పాండు, శ్రీకాంత్, మల్లేష్, భాస్కర్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# సొంత గూటికి చేరుకున్న. కల్లూరు సర్పంచ్. షకూర్..

## . టిడిపి నుంచి మళ్లీ వైసీపీలో చేరిక

## . సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పులిచెర్ల** తిరుపతిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ మాజీ సర్పంచ్ షకూర్.. తన అనుచరులతో వైసిపి పార్టీలో చేరారు. ఐదు సంవత్సరాల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా. షకూర్.ను. ఏకగ్రీవంగా ఎంపిక చేశారు కూటమి పాలన వచ్చిన తర్వాత రాజకీయ పరిస్థితుల్లో నేపథ్యంలో సర్పంచ్ టిడిపిలో చేరారు . పులిచెర్ల ఎంపిపి సురేంద్ర నాథ్ రెడ్డి. వైసిపి మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి రాజకీయంగా పావులు కలిపి తిరిగి వైసీపీలో ఎమ్మెల్యే సమక్షంలో చేర్పించారు. మాజీ సర్పంచ్ తన అనుచరులతో వైసిపి పార్టీలో చేరగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు. నిరంజన్ రెడ్డి. అలీ భాయ్. హేమ సుందర్ రెడ్డి.. గోవింద్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు



# రెడ్డిపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ శంకుస్థాపన చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట ఏప్రిల్ 3 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నర్సింహ తో కలిసి 10 లక్షల నిధులతో మంజూరైన ప్రైమరీ స్కూల్ ప్రహరీగోడ శంకుస్థాపనచేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సంద్రుగు సతీష్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మహేష్,ఎఎంసి డైరెక్టర్స్ స్టాలిన్ నర్సింలు,మోజమిల్, రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ స్వామి,చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు శ్రీకాంత్, సినియర్ నాయకులు అయిత పరంజ్యోతి ,నాగులు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పోలంపల్లి గ్రామంలో 6 గంటల పాటు హై టెన్షన్

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రాకతో కథ సుఖాంతమైంది ,




**చేగుంట ఏప్రిల్ 3 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం, పోలంపల్లి గ్రామానికి చెందిన, సుమారు 30 ఏళ్ల వయస్సు గల కొండి ప్రదీప్‌కుమార్ (శివరములు గారి కుమారుడు), మద్యం మత్తులో రోడ్డు పక్కన ఉన్న హైటెన్షన్ విద్యుత్ టవర్‌ను ఎక్కి, వీఆర్ఏ పోస్టుకు డిమాండ్ 2023 కి ముందు గ్రామ స్థాయిలో అమలులో ఉన్న వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించడమే అతని ప్రధాన డిమాండ్.ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు ఇచ్చిన హామీ మేరకు, టవర్ ఎక్కిన వ్యక్తి కిందకు దిగివచ్చాడు, బాధితుడి డిమాండ్ నెరవేర్చేందుకు అసెంబ్లీలో చర్చిస్తారని సమస్యను సీఎం దృష్టికి తీసుకుపోయి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



# ఐ టి డబ్ల్యు సిగ్నోడ్ కాలనీ రోడ్ నెంబర్ 3లో అక్రమ నిర్మాణాల జోరు

### జిహెచ్ఎంసి అధికారుల తీరుపై కాలనీవాసుల ఆగ్రహం!

**అమీన్‌పూర్, ఏప్రిల్ 03మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఐ టి డబ్ల్యు సిగ్నోడ్ కాలనీ లో అక్రమ కట్టడాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. కాలనీలోని రోడ్ నెంబర్ 3లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ భవనంపై కాలనీవాసులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అధికారుల కళ్లముందే అక్రమ నిర్మాణం జరుగుతున్నా, టౌన్ ప్లానింగ్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

నిబంధనలు గాలికి..

స్థానికుల కథనం ప్రకారం.. సదరు బిల్డర్ జి౦2 అంతస్తుల కోసం మాత్రమే అనుమతి తీసుకున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో మాత్రం అనుమతులను తుంగలో తొక్కి అదనంగా మరో అంతస్తుతో పాటు పెంట్ హౌస్‌ను కూడా నిర్మిస్తున్నారు. కనీసం సెట్ బ్యాక్‌లు కూడా వదలకుండా నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని నిర్మిస్తుండటంతో భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు గానీ, డ్రైనేజీ సమస్యలు తలెత్తినప్పుడు గానీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి ?

"పర్మిషన్ ఒకటి.. కట్టేది మరొకటి" అన్నట్లుగా సాగుతున్న ఈ వ్యవహారంపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని కాలనీ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక బిల్డర్లతో ఉన్న లోపాయికారి ఒప్పందాలే కారణమని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణ చర్యలకు డిమాండ్

రోడ్ నెంబర్ 3లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, నిబంధనలు అతిక్రమించిన బిల్డర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు







# తిరుపతి జిల్లా లో కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు...

**రేణిగుంట ఏప్రిల్ 3.**రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న బస్సు ప్రమాదాల నేపథ్యంలో, తిరుపతి జిల్లాలో గత వారం రోజులుగా మోటార్ వాహన తనిఖీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు, సూళ్లూరుపేట మరియు రేణిగుంట ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ తనిఖీలలో మొత్తం 1100 బస్సులను పరిశీలించగా, మోటార్ వాహన చట్ట నియమ నిబంధనలను ఉల్లంఘించిన 122 బస్సులపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఏఐఎస్ 119 నిబంధనలు ఉల్లంఘించిన 6 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అన్ని వాహనాలపై మొత్తం రూ.16 లక్షల అపరాధ రుసుము మరియు పన్ను వసూలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ, అన్ని స్లీపర్ బస్సులు తప్పనిసరిగా ఆటోమోటివ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఏఐఎస్ 052 మరియు ఏఐఎస్ 119) నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా, స్లీపర్ బస్సులలో అత్యవసర ద్వారాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, అలాగే డ్రైవర్లు అతివేగంగా వాహనాలను నడపరాదని హెచ్చరించారు.ఈ రోజు బెంగళూరు నుండి గౌహతి వెళ్తున్న ఒక స్లీపర్ బస్సులో పరిమితికి మించి 25 మంది ప్రయాణికులు ఉన్నట్లు, అలాగే అత్యవసర ద్వారాలు లేకపోవడం గమనించిన మోటార్ వాహన తనిఖీ అధికారి వనం వెంకటసుబ్రహ్మణ్యం వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది.ఈ ప్రత్యేక తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు బృందాలుగా దామోదర్ నాయుడు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, అతికానాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, వర్మ తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం మరియు ప్రయాణికుల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.




# ఆహార కేంద్రం(ఫుడ్ బ్యాంక్) పునరుద్ధీకరణ జరగాలి.

### మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్-సాలూరు

**సాలూరు 3:-**ఎంతోమంది ఆకలి తీరుస్తూ వారి కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆహార కేంద్రాన్ని తొలగించడం చాలా బాధాకరంగా ఉంది అని మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం సాలూరు పట్టణం బోసుబోమ్మ జంక్షన్ వద్ద మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ ఆహార కేంద్రంపై పత్రికా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకలితో ఎంతోమంది రూపాయి కూడా లేని పేద ప్రజలు అలమటించి ఆకలి బాధతో చనిపోతున్నారు. అలాంటి వారి కోసం ఈ ఆహార కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 2020 కరోనా సమయంలో వలస కార్మికులు అలాగే నిరుపేద కుటుంబాలు ఆకలి బాధలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాంటి వారి కోసం ఎంతో కొంతమంది ఆకలి తీర్చే వారిమీ అవుతామని ఉద్దేశంతో ఈ ఆహార కేంద్రాన్ని 2021 అప్పటి మునిసిపల్ కమిషనర్ ఏ స్థలంలో చూపించరో అక్కడ పెట్టడం జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి రెండు ఇరువర్గాల పార్టీ వారు వచ్చి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఎంతగానో నాటి నుంచి నేటి వరకు మీకై..మేము స్వచ్ఛంద సంస్థ కు ఎన్నో విధాలుగా ప్రత్యక్షంగా పరోక్షంగా మాకు నాయకులు ఎంతగానో సపోర్ట్ చేశారని అన్నారు. అలాంటి ఆహార కేంద్రం మాకు తెలియకుండా, మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఆహార కేంద్రాన్ని తొలగించారు. అంతేకాకుండా మా సామాగ్రి ఎక్కడుందో కూడా కనీసం మేము అడిగినంతవరకు చెప్పలేని పరిస్థితులో మున్సిపల్ అధికారి ఉన్నారు.విషయం తెలిసిన వెంటనే ఆ రోజు సాయంత్రం ఐదు గంటలకు మున్సిపల్ కమిషనర్ రమ్మంటే "మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు " మునిసిపల్ కమిషనర్ రత్న కుమార్" దగ్గరికి వెళ్ళాము.పై కప్పు ఉన్న నాలుగు స్తంభాలు లేవు అని అడిగితే వారి దగ్గర సమాధానం లేక మా మీద కోపంగా మాట్లాడారు. మొదటి రోజు స్పందన వారం రోజులు పోయాక అడిగితే మీ దగ్గర ఏమైనా డాక్యుమెంట్స్ ఉన్నాయా అని అడగడం కాకుండా నువ్వు మీడియా వాడివి అని మిడిసిపడుతున్నావా నీకు దమ్ముంటే పేపర్ మీద పెన్ పెట్టుకో అని ఎద్దేవా చేశారు. మీకై..మేము స్వచ్ఛంద సంస్థ వ్యాపారం చేయట్లేదు నాలుగు మెతుకులు కడుపులోకి లేని పేద ప్రజలకు ఒక ముద్ద నోటికి అందించడం కోసమే ఈ సంస్థ.అలాంటి ఈ సంస్థను ఎంతో ఉన్నతంగా స్థాపించిన ఈ సంస్థను గుట్టు చప్పుడు కాకుండా తీసేయటం ఎంతవరకు న్యాయమని మీకై..మేము సంస్థ ప్రశ్నిస్తుంది. కమిషనర్ రత్నకుమార్ మాటలు అగౌరంగా ఉన్నాయి అని స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలియపరిచారు. వారిని మేము కోరేది అభివృద్ధికి అడ్డం ఉందని వారు మా ఆహార కేంద్రాన్ని తీశారు కానీ మేము అదే ప్రాంతంలో పెట్టమని వారిని మేము అడగలేదు మరొక చోట మా "ఆహార కేంద్రాం" (ఫుడ్ బ్యాంక్) పునరుద్ధీకరించి పేదవాడి ఆకలి తీర్చాలని మున్సిపల్ కమిషనర్ ని మేము వినయ పూర్వకంగా మీడియా ద్వారా కోరాము.ఈ కార్యక్రమంలో మీకై..మేము సభ్యులు బెవర గణపతి,పసుమర్తి నరేష్,మద్దుల భార్గవ్,వేణు,వసంత కుమార్, పాల్గొన్నారు




## ప్రజల దాహం తీర్చేందుకు సిద్ధమైన బోరు

**యాదమరి ఏప్రిల్ 3** యాదమరి మండలం దాసరాపల్లి పంచాయతీలో గత కొంతకాలంగా ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయానికి నీటి సమస్య ఉండేది గత కొంతకాలంగా బోరు బావికి మోటారు పైపులు బోరుకు కావలసిన సామాగ్రి లేనందున నీటి సమస్య ఎదురయింది ఇప్పుడు భక్తులు మరియు ప్రజలు



దాహం తీర్చేందుకు మహాభారతం సందర్భంగా సిద్ధమైన బోరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హేమగిరి చిట్టి సహకారంతో మోటారు పైపులు అన్ని వసతులు పునరుద్ధరించి అనంతరం పూజ నిర్వహించి నీటి పంపును ప్రారంభించిన హేమగిరి చిట్టి అందుబాటులోకి తీసుకురావడమైనది ఈ కార్యనిర్వాహకులు హేమగిరి చిట్టి దాసరా పల్లి

## జనసైనికుని అంత్యక్రియల్లో పాల్గొన్న చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



**రేణిగుంట ఏప్రిల్ 03:-** రేణిగుంట మండలం జనసేన పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ముని కుమార్ హఠాన్మరణం పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో జరిగిన ఆయన అంత్యక్రియల్లో జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు. జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ ముని కుమార్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పార్టీ అభివృద్ధికి ముని కుమార్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముని కుమార్ కి తుది వీడ్కోలు పలికారు.

## అమరావతి రాష్ట్ర శాశ్వత ప్రజారాజధానిగా కొనసాగుతుంది

**చిత్తూరు ఏప్రిల్ 3** అమరావతి రాష్ట్ర శాశ్వత ప్రజారాజధానిగా కొనసాగుతుందనిటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్ స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించిన రాష్ట్ర పునర్విభజన సవరణ




చట్టం--2024ను పార్లమెంట్‌లో ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం, అన్ని పార్టీల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అమరావతి విషయంలో వైకాపా, వై . ఎస్ . జగన్ మోహన్ రెడ్డి వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, పార్లమెంట్‌లో బిల్లు వ్యతిరేకించడం, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. గతంలో మూడు రాజధానుల నిర్ణయం, నిర్మాణ పనుల నిలిపివేత వంటి చర్యలతో అమరావతికి నష్టం జరిగిందని ఆరోపించారు.రాజధాని ప్రాంత రైతుల ఉద్యమాన్ని అణచివేసినట్లు విమర్శిస్తూ, అమరావతిపై అనిశ్చితి సృష్టించడమే లక్ష్యంగా వైకాపా వ్యవహరిస్తోందన్నారు. ఇకపై అమరావతిని ఎవరూ కదిలించలేరని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు కార్యాలయ కార్యదర్శి మోహనరాజ్, ధరణీ ప్రకాష్ పాల్గొన్నారు.

## బీసీ సదస్సుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**తిరుపతి ఏప్రిల్ 3** ఈనెల 19వ తేదీన తిరుపతిలో రామ తులసి కళ్యాణ మండపం ముందు నిర్వహించనున్న బీసీ సదస్సుకు గౌరవ తిరుపతి ఎమ్మెల్యే అరని శ్రీనివాసులు ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం మరియు సంఘ ప్రతినిధులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యక్షంగా కలిసి సదస్సుకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన అనంతరం సదస్సు వివరాలను వివరించారు.ఈ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏ. శ్రీనివాసులు, తాను తప్పకుండా బీసీ సదస్సుకు హాజరవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఈశ్వర్ ప్రకాష్, బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..